క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని సలనూతల, ఎస్సీ, బీసీ కాలనీల్లో బుధవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించడంతోపాటు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ తీసుకుంటారని పేర్కొన్నారు.

సబ్సిడీపై శనగ విత్తనాలు తీసుకోవాలి

కొమరోలు: రబీ సీజన్‌కు ప్రభుత్వం సబ్సిడీపై అందించే శనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి కె.రాజశ్రీ కోరారు. శనగ విత్తనాల కోసం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ఈ నెల 5వ తేదీ నుంచి చేసుకోవాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే రైతులు శనగ పంట వేసే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ నంబరు తీసుకెళ్లాలని సూచించారు.

సదస్సును జయప్రదం చేయాలి

కొమరోలు: గిద్దలూరులోని విశా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సీనియర్ దళిత నాయకులు కె.బాబ్జి కోరారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లోని దళిత బహుజన ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు

పుల్లలచెరువు: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు. అందుకు ఉదాహరణే గారపెంట గిరిజన గూడెం విద్యార్థులు. ఇటీవల ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన అథ్లెటిక్స్ అండర్-14లో పరుగు పందెంలో గారపెంట గిరిజన గూడెంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అరుణ, శ్వేతలు పరుగు పందెంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు గౌతమి తెలిపారు. వీరిని హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు, గూడెం పెద్దలు అభినందించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పుల్లలచెరువు: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని గ్రామ కార్యదర్శి బాలునాయక్ అన్నారు. పారిశుధ్య చర్యల్లో భాగంగా పుల్లలచెరువు వీధుల్లో మంగళవారం బ్లీచింగ్ చల్లించి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదన్నారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో మరియదాసు పరిశీలించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ

కొనకనమిట్ల: మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని ఏపీఎం కర్నాటి గోపాలకృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఎస్సీ కాలనీలో పొదుపు గ్రూపుల మహిళలకు వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలు నాటించారు. ఏపీఎం మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు వంద మొక్కల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు ఎజ్రా, రాజయ్య, రామయ్య, సురభయ్య, వీవోఏలు, గ్రామ సంఘాల సభ్యులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

గుండెపోటుతో డ్రైవర్ మృతి

త్రిపురాంతకం: త్రిపురాంతకానికి వాటర్ ట్యాంకుల లోడుతో వచ్చిన లారీ డ్రైవర్ వాటిని దింపే క్రమంలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. వివరాలు.. నంద్యాల జిల్లా కోవెలకుంట్లకు చెందిన బోయ సుదర్శన్ (45) నంది పైపులు వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సుదర్శన్ లారీలోని వాటర్ ట్యాంకులను దింపేందుకు తాళ్లు ఊడదీసే క్రమంలో గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చేలోపే మృతి చెందాడు. అతడి యజమాని, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

రోడ్డు ప్రమాదంపై డీఎస్పీ విచారణ

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంపై డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. వివరాలు.. దోర్నాల మండలం యడవల్లికి చెందిన కాశిరెడ్డి ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో రీడింగ్‌రూము సెంటరులోని కందుల ఓబులరెడ్డి హాస్పిటల్ వద్దకు తన బైక్‌పై వస్తూ ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను ఢీకొట్టాడు. ఆ బైక్‌పై పట్టణానికి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ ప్రమాదంపై డీఎస్పీ విచారణ చేపట్టారు. పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కాశిరెడ్డితో మాట్లాడాడు. డీఎస్పీ మాట్లాడుతూ.. సీసీ పుటేజ్ తెప్పిస్తున్నామని, విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతానని చెప్పారు.



ముండ్లమూరు: వైద్యం కోసం బారులు తీరిన రోగులు



త్రిపురాంతకం: కంకణాలపల్లిలో..



పెద్దదోర్నాలలో ఆరోగ్య సురక్ష కార్డులు అందజేస్తున్న ఎంపీపీ



కేతగుడిపి వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సర్పంచ్ పెద్ద మస్తాన్

జగనన్న ఆరోగ్య సురక్ష వరం



కుంచేపల్లిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరం



పుల్లలచెరువు: గారపెంట గిరిజన గూడెంలో వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులు



రోగులను పరీక్షిస్తున్న సీనియర్ మెడికల్ ఆఫీసర్ రాహుల్

కొమరోలు: మండలంలోని అల్లినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు ప్రారంభించారు. సర్పంచ్ బంగారు రత్నాలు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీ జాజం వెంకట రమణ, ఎంపీడీఓ నరసయ్య, వైద్యాధికారి డాక్టర్ చైతన్య దీపక్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టారని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెంటపల్ల సుబ్బారెడ్డి అన్నారు.మండలంలోని గారపెంట గిరిజన గూడెంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. సుమారు 250 మంది హాజరు కాగా డాక్టర్లు రవినాయక్, డాక్టర్ నయాజ్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రామాంజినాయక్‌లు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ మందా లాజర్, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, సత్యనారాయణరెడ్డి,ఎంపీటీసీ రాములు, దాసు, ఎంపీడీవో మరియదాసు, ఎంఈవో ఇందిరప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, కార్యదర్శి ఉమామహేశ్వరి, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎంఎల్‌ఓ వాసు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య భరోసా లభిస్తుందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంచిపల్లెలో ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ఎంపీడీఓ హేమలత, కేఎస్‌పల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి నాయబ్ రసూల్, డాక్టర్లు ఖాదరయ్య, సర్పంచి రాజమ్మ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్ పేర్కొన్నారు. మండలంలోని కంకణాలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ సాంబశివరావు, వైద్యాధికారి భాస్కరరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: జగనన్న ఆరోగ్య సురక్షకు అనూహ్య స్పందన లభించింది. మంగళవారం స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరంలో 317 మందికి వైద్యులు వైద్యసేవలు అందించారు. శిబిరం ప్రారంభంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎల్‌డీవో బీవీఎన్ సాయికుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, వైద్యాధికారులు షేక్ నాయబ్ రసూల్, కోట నాయక్, ఎంపీడీవో వైవీ నాగేశ్వరరావు ప్రసాద్, డీఆర్‌డీఏ ఏరియా కో ఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి, ఎంఈవో పి.ఆంజనేయులు, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, సీడీపీవో పద్మావతి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణబాయి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీపీ గుమ్మా పద్మజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ఎంపీడీఓ విజయ, సర్పంచ్ చిత్తూరి హారిక, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ భాస్కరకుమార్, ఎంఈఓ మస్తాన్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి మోహనరావు, మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, గుమ్మా యల్లేష్ పాల్గొన్నారు.

కంభం: జగనన్న సురక్ష వైద్యశిబిరం ద్వారా ప్రజలకు స్పెషలిస్టు వైద్యులతో వైద్య సేవలందిస్తున్నారని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న కంభం సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ షేక్ రసూల్, వైస్ ఎంపీపీ ఆసియా, ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, తహసీల్దార్ శైలేంద్రనాథ్, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి సుధాకర్, వైద్యులు డాక్టర్ అక్తర్ రసూల్, డాక్టర్ రమేష్, డాక్టర్ పర్వీన్, డాక్టర్ లక్ష్మీ పూజిత, డాక్టర్ నవాజ్ పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగులవరంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఒంగోలు నుంచి వచ్చిన స్పెషలిస్టు వైద్యులచే ప్రజలకు బీపీ, సుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, తహసీల్దార్ అత్తార్ నాయబ్ హుస్సేన్, ఎంపీడీఓ జగదీష్ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): గ్రామాల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తెలిపారు. మల్కాపురంలో మంగళవారం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, కరిముల్లా, సర్పంచ్‌లు వలి, పోశం సుమలత, శ్రీకాంత్ రెడ్డి, యలమందారెడ్డి, స్పెషలిస్టు డాక్టర్లు ప్రణవి, లీనా, వైద్యాధికారులు ఖాదర్ మస్తాన్‌బీ, రత్నం, రాజేష్, మౌనిక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: రాజంపల్లిలో మంగళవారం 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ విజయ్, బి. వెంకయ్య పాల్గొన్నారు.

దొనకొండ: ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న శిబిరాలు పరిశీలించారు. ఎంపీడీఓ వసంతరావునాయక్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. వైద్యాధికారులు పాల్గొన్నారు.

కురిచేడు: ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అన్నారు. 325 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యాధికారి పి. ప్రవీణ్ తెలిపారు. ఎంపీడీఓ బి. శంకరరావు, తహసీల్దార్ యం. జ్వాలా నరసింహం, డీటీ రాధాకృష్ణ, మండల సచివాలయాల కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, నాయకులు బెల్లం చంద్రశేఖర్, మేరువ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మారెడ్డి అన్నారు. ఈదరలో పర్యటించారు. ఈ అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు.జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు,జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, ఎంపీడీఓ హనుమంతరావు పాల్గొన్నారు.

రాచర్ల: ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మంగళవారం మండలంలోని అనుములపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. గిద్దలూరు స్పెషలిస్ట్ డాక్టర్ అదాం గర్భిణులకు పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు పంపిణీ చేశారు. ఆకవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరుణ, గిద్దలూరు స్పెషలిస్ట్ డాక్టర్ జయమ్మ, అనుమలవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భానుకుమార్‌రెడ్డి, ఎంపీడీవో కె.కవితా చౌదరి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: ప్రజారోగ్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని డీవైఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మార్కాపురం మండలంలోని వేములకోటలో నిర్వహించిన వైద్యశిబిరంలో డీవైఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ రాహుల్ పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో 587 మందిని పరీక్షించి, 850 టెస్టులను చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు బిందు, రోహిత్ నాయక్, స్ఫూర్తి, చారి, విజయ్‌కుమార్, కిషోర్‌కుమార్, నారాయణరెడ్డి, తహసీల్దార్ పర్వీన్, ఎంపీటీసీ వీరయ్య, సర్పంచ్ రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: మండలంలోని కుంచేపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈఓఆర్డీ కృష్ణ, జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి, డాక్టర్లు సుష్మా, ఆనంద్‌బాబు, సుగుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపిలో వైద్య శిబిరాన్ని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పెద్ద మస్తాన్, తహసీల్దార్ అబ్దుల్ హమీద్, ఎంపీడీఓ నరసింహులు, వైఎస్సార్ కేపీ ఏపీఎం పిచ్చయ్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో 450 మందిని పరీక్షించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధూజ ఆధ్వర్యంలోని స్పెషలిస్టుల బృందం రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కె.సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని గరిమినపెంట పంచాయతీ పాతపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సురక్ష కార్యక్రమాన్ని సచివాలయ పరిధిలోని గ్రామ సర్పంచ్‌లు దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, మెట్టు రమణమ్మ వెంకటరెడ్డి, గోపిరెడ్డి ఓబులరెడ్డి ప్రారంభించారు. ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతిరెడ్డి పెదరామిరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షించారు. డాక్టర్లు నరేంద్ర కుమార్, పృధ్వీరాజ్, సురేఖ, గైనకాలిజిస్టులు వెంకటరావు, హైందవి 300 మందిని పరీక్షించి మందులు అందజేశారు.

దర్శి: జగనన్న సురక్షలో భాగంగా రాజంపల్లిలో మంగళవారం 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ సుధారాణి ప్రారంభించారు. సర్పంచ్ విజయ్, మండల సచివాలయాల కన్వీనరు బి. వెంకయ్య, నాయకులు పాల్గొన్నారు.



కొమరోలు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి



చిన్న కంభంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ



దర్శి: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కిరణ్మయి



కురిచేడు: కళ్లజోళ్లు అందజేస్తున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ



తాళ్లూరు: మందుల కిట్ అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, డాక్టర్లు



పాతపాడులో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

జెడ్పీ పాఠశాలకు స్థలం వితరణ



పడమరనాయుడుపాలెంలో స్థలం ఇస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి



కొండలును పరామర్శిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మండలంలో మంగళవారం పర్యటించారు. పడమర నాయుడుపాలేనికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయన నివాసానికి వెళ్లిపరామర్శించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేసి తన తండ్రి దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి పేరుతో అందించేందుకు అంగీకరించారు. ఆవులమంద ఎస్సీ కాలనీ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ. 5 లక్షలతో వాటర్ ప్లాంటు మంజూరు చేశారు. చెరువుకట్ట పటిష్టానికి రూ. 3 లక్షలు మంజూరు చేశారు. కురిచేడులోని మీనిగ వెంకటేశ్వర్లు మృతి చెందటంతో ఆయన భార్యకు రూ. 25000 అందించారు. నరసయ్య అనే వికలాంగుడికి 3 చక్రాల వాహనం మంజూరు చేశారు. కాటంవారిపల్లెలో కార్యకర్త రమణారెడ్డి భార్య మృతి చెందింది కుటుంబాన్ని పరామర్శించారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, పడమర నాయుడు పాలెం, కురిచేడు సర్పంచులు బి. మహేష్ కె, కృష్ణయ్య, డాక్టర్ ఎస్ ఎం బాషా, రహంతుల్లా, మేరువ సుబ్బారెడ్డి, పి. నాగిరెడ్డి, ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, నుసుం ప్రతాపరెడ్డి, వీరగంధం కోటయ్య,ఎస్వీ నాగిరెడ్డి, లింగారెడ్డి, నారు శ్రీనివాసులరెడ్డి, బొరిగొర్ల గోవిందు, సద్ది పుల్లారెడ్డి,దర్శి ఇత్తడి దేవదానం, కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఇందూరి వెంకటనర్సిరెడ్డి,పాతకోట వెంకటరెడ్డి,షేక్ మౌలాలి, భాస్కరరెడ్డి, పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, పి. చిన్నపెద్దయ్య, గొట్టిపాటి రాములు, రంగారావు ,మట్టె వెంకటేశ్వర్లు ,దాసరిరమేష్, కొలూరి నరసింహులు పాల్గొన్నారు.

పలువురు నాయకులకు పరామర్శ

దర్శి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనారోగ్యానికి గురయ్యారని తెలియడంతో వారిని దర్శి మాజీ శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మంగళవారం పరామర్శించారు. స్థానిక క్రిస్టియన్‌పాలేనికి చెందిన కొడవటి జాన్ ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. చలివేంద్రం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండలుకు రూ. 25 వేల ఆర్థిక సహాయం చేశారు.

కురిచేడు జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌ఎం బాషా, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, చంద్రగిరి గురవారెడ్డి, గోగులముడి లింగారెడ్డి, పాణెం కృష్ణారెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించండి

● ఎంపీడీఓకు ఎమ్మెల్యే కేపీ సూచన

మార్కాపురం టౌన్: సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలని మార్కాపురం ఎంపీడీఓగా మంగళవారం విధుల్లో చేరిన చందనకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. ఆరు నెలల శిక్షణ ముగించుకుని మంగళవారం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జెడ్పీటీసీ సభ్యుడు బాపన్‌రెడ్డి, నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖాదర్‌మస్తాన్, సిబ్బంది శ్రీనివాస్, రమణారెడ్డి ఉన్నారు.



ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీఓ చందన

సారా కేసులో జైలు శిక్ష

ముండ్లమూరు/దర్శి: అక్రమంగా సారాయి తయారు చేసి విక్రయాలకు పాల్పడిన నేసులో నిందితుడు మేకల చిన వెంకటేశ్వర్లుకు ఏడాది జైలు శిక్షతో పాటు రెండు లక్షల జరిమానా విధిస్తూ దర్శి జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఎస్‌ఈబీ సీఐ సుందరామయ్య తెలిపారు. మండలంలోని పులిపాడు గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లుపై 2019 జూలై 29న పది లీటర్ల సారాయి పట్టుబడగా కేసు నమోదైనట్లు తెలిపారు. ఆ కేసులో నేరం రుజువు అయినందున న్యాయమూర్తి శిక్ష ఖరారు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం

కంభం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని స్థానిక ఎస్‌ఐ పులి రాజేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పానుగంటి షాలెంరాజు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. భవిష్యత్తులో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీలు వేసి ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగల సమగ్రాభివృద్ధి కోసం మరో పోరాటానికి సిద్ధమవనున్నట్లు స్పష్టం చేశారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఆనంద్, రఫీ, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజ్, మనోజ్, రమేష్ పాల్గొన్నారు.

ఇ- క్రాప్ బుకింగ్ పరిశీలన

కురిచేడు: మండలంలోని పడమర వీరాయపాలెంలో పంట నమోదును తహసీల్దార్ యం. జ్వాలా నరసింహం, వ్యవసాయాధికారి పి. మధుబాబు మంగళవారం పరిశీలించారు. వీఆర్వో, వీఏఏలు పాల్గొన్నారు.

తప్పుడు ఓట్లు చేర్పిస్తే క్రిమినల్ కేసులు

దర్శి: నియోజకవర్గంలో ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా 5 కంటే ఎక్కువగా ఓట్లు కొత్తగా చేర్పించేందుకు, లేక తొలగించుటకు ప్రయత్నించిన దరఖాస్తులు సరైనవి కాదని తేలితే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని నియోజకవర్గ ఎన్నికల అధికారి యంవీఎస్ లోకేశ్వరరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పార్టీల నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి



పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు క్షేత్రసాయిలో అర్హులకు అందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో మారు ముఖ్యమంత్రిగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యాక్రమంపై మండలంలోని జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితర ముఖ్యనాయకులతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాల్లో పథకాలు పొందాలంటే రాజకీయ రెకమెండేషన్లు తప్పనిసరి అని, జగనన్న ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. త్వరలో పల్లెనిద్ర కార్యక్రమం ప్రారంభమవుతుందని, పార్టీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు పల్లెనిద్రలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి జగనన్న అమలు చేసిన పథకాలను వివరించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాపన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగారెడ్డి, ఎంపీటీసీ వీరయ్య, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వర్ర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలి



మాట్లాడుతున్న డ్వామా పీడీ శీనారెడ్డి

పెద్దారవీడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 సంవత్సరానికి అవసరమైన ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేయాలని డ్వామా పీడీ శీనారెడ్డి సూచించారు. మండల కేంద్రం పెద్దారవీడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ అధ్యక్షతన ఉపాధి హామీ పనుల గుర్తింపుపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పీడీ శీనారెడ్డి మాట్లాడుతూ గ్రామ సభల్లో తీసుకునే పనుల నిర్ణయం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. పనులు గుర్తించే అవకాశం ఉన్న నేపథ్యంలో వ్యవసాయానికి, పండ్ల తోటల పెంపకం, గ్రామాల అభివృద్ధి కోసం, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించడమే లక్ష్యంగా గ్రామాల్లో పనులు గుర్తించాలని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు చెరువుల్లో పూడికతీత, కొండకింద కందకాలు లాంటి పనులు కల్పించాలన్నారు. ఎంపీడీఓ రాజ్‌కుమార్, ఈసీ మంత్రునాయక్, టీఏలు సుబ్బయ్య, రాణి, శ్రీలక్ష్మి, వీఏఏ ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు కాసు వెంకటరెడ్డి, బత్తుల సాలయ్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సమరసతా సమ్మేళనం జయప్రదం చేయాలి

గిద్దలూరు రూరల్: నెల్లూరులో ఈ నెల 8వ తేదీన నిర్వహించే సమరసతా సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమరసతా నిర్వాహకుడు సూరె కృష్ణారావు అన్నారు. పట్టణంలోని సీతారామ స్వామి ఆలయంలో మంగళవారం సమరసతా సమ్మేళనం పోస్టర్ల విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి హిందూ సోదరులు ఈ సమరసతా సమ్మేళనానికి తరలి రావాలని కోరారు. హిందూ సమాజంలో అసమానతలు, దురాచారాలు, వివక్షత, వంటి వాటి నిర్మూలన కోసం హిందూ బంధువులు ఐక్యం కావాలన్నారు. నిర్వాహకులు మల్లారెడ్డి, ఏనుగుల పద్మావతి పాల్గొన్నారు.

పూసలపాడులో పోలేరమ్మ జాతర

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడులో పోలేరమ్మ, గంగమ్మ జాతర పండగ మంగళవారం జరిగింది. మహిళలు గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బోనాలు ఎత్తుకుని కుంకుమ బండ్లతో, బొల్లావులతో ఊరేగింపుగా పోలేరమ్మ, గంగమ్మ దేవతల ఆలయాల వద్దకు తరలి వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.